# ప్రాజెక్టు పని - సాంఘిక శాస్త్రం

## పదవ తరగతి తెలుగు మీడియం

## బంకమన్నుతో భారతదేశ నిమ్నోన్నత పటం తయారీ

## సాంఘిక శాస్త్రం సమున్నతం

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO**

https://krbestsocialteache.wixsite.com/bestsocialte

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP ADMIN KSV
KRISHNA REDDY 9492146689

# SOCIAL STUDIES

BEST SOCIAL TEACHER

కృష్ణ గీతిక పబ్లికేషన్స్

## CCE MODEL
## ప్రాజెక్టు పని

# FORMATIVE ASSESSMENT RECORD

NAME : K SAI GEETHIKA REDDY

CLASS : X

ROLL NO: 37

SECTION : B

MEDIUM: TELUGU

SCHOOL NAME: Z.P.P. HIGH SCHOOL, GANTI, EAST GODAVARI

SUBJECT TEACHER NAME: KSV KRISHNA REDDY

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO

# PROJECT WORK FOR FORMATIVE 1

**ప్రాథమిక సమాచారము:**

| గ్రేడింగ్ | | | |
|---|---|---|---|
| A1 | 10 | C1 | 6 |
| A2 | 9 | C2 | 5 |
| B1 | 8 | D1 | 4 |
| B2 | 7 | D2 | 0-3 |

**విద్యార్థి పేరు** : కొవ్వూరి సాయి గీతిక రెడ్డి
**తరగతి** : పదవ తరగతి
**క్రమ సంఖ్య** : 37

| | సమాచార సేకరణ | నివేదిక తయారీ | ప్రదర్శన | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|
| మార్కుల కేటాయింపు | 03 | 04 | 03 | 10 | |
| పొందిన మార్కులు | | | | | |

యూనిట్ పేరు : **భారత దేశ భౌగోళిక స్వరూపము**

ప్రాజెక్టు : **బంకమన్నుతో భారతదేశ నిమ్నోన్నత పటం తయారీ**

ప్రాజెక్టు సంఖ్య : 1

ప్రాజెక్టు రకము : బృంద పని

ప్రాజెక్టు ఇచ్చిన తేదీ : 01.07.2018

ప్రాజెక్టు సమర్పించాల్సిన తేదీ : 05.07.2018

గ్రూపు పేరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రూప్

గ్రూపు సభ్యుల సంఖ్య : 9

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | నిర్దేశించిన పని |
|---|---|---|
| 1. | కడిమి వెంకట కృష్ణారెడ్డి | సమాచార సేకరణ |
| 2. | చోడి జాన్ ప్రసాద్ | బంకమన్ను సేకరణ |
| 3. | సూర్యప్రభ | రంగుల సేకరణ |
| 4. | కుడిపూడి మురళీధర్ | భారతదేశ అవుట్లైన్ చిత్రాన్ని గీయడం |
| 5. | ఎన్. రాజు | భౌతిక స్వరూపాలకు అనుగుణంగా మట్టిని పేర్చడం |
| 6. | ఎమ్. సత్యవాణి | భౌతిక నిమ్నోన్నతాలకు రంగులు వేయడం |
| 7. | శీలామంతుల సురేష్ కుమార్ | భౌగోళిక స్వరూపాలను పటంలో చూపుతూ వివరించుట |
| 8. | దీక్షితుల కిరణ్మయి | పటం తయారీ ప్రక్రియ మొత్తాన్ని నమోదుచేయుట |
| 9. | కాలేరు జయశ్రీ | ప్రదర్శన |

BEST SOCIAL TEACHER WHATSAPP GROUP ADMIN KSV KRISHNA REDDY 9492146689

ప్రాజెక్ట్ పేరు:

భారతదేశం ఉబ్బెత్తు పటాన్ని తయారుచేయుట

ప్రాజెక్ట్ పరిచయం:

మట్టితో భారతదేశ నమూనాని తయారుచేయుట- మట్టి,దూది,ముగ్గు,రంగులు,గడ్డి,ఇసుక వంటి ప్రకృతి సహజమైన వనరులతో అతి తక్కువ ఖర్చుతో భారత దేశ ఉబ్బెత్తు పటం తయారుచేయుట

ప్రాజెక్ట్ లక్ష్యం:

సాధారణంగా గోడపై మనం వేలాడదీసే పటం లో భూస్వరూపాల యొక్క ఎత్తు,వాలులను,నదీ ప్రవాహ మార్గం, డెల్టా వంటి వివిధ అంశాలను అన్నీ ఒకేవిధంగా చూడగలము తప్ప వాటి ఎత్తు,ఆకారం లోని వైవిధ్యాన్ని గుర్తించలేము. కానీ మోడల్ తయారుచేసినపుడు శిఖరాల ఎత్తులు, అడవి,ఎడారి వంటి వివిధ భూస్వరూపాల ఆకృతిలోని తేడాని గుర్తించగలుగుతాము.

అందువలన ఉబ్బెత్తు భారతదేశ పటం నమూనాని స్వయం గా తయారుచేయుట నా ప్రాజెక్ట్ లక్ష్యము.

సమాచార సేకరణ:

ఉబ్బెత్తు పటం తయారీకి కావలసిన వస్తువులను సేకరించుటకు క్లాస్ లోని విద్యార్థులను కొన్ని గ్రూప్స్ గా విభజించిరి. వాటిలో కొందరికి వస్తువుల సేకరణనూ,మరికొందరికి తయారీ బాధ్యతనీ అప్పగించిరి.

కావలసిన వస్తువులు——

1.రాళ్ళు లేకుండా శుభ్రం చేసిన మెత్తటి బంకమన్ను
2. తెల్లగా మెత్తగా ఉండే సుద్దరాళ్ళు
3. ఇసుక
4. ముగ్గులో కలిపే రంగులు
5. పెద్ద ప్లాస్టిక్ షీట్

ముఖ్యంగా ఈ పటం లో గుర్తించవలసిన భౌగోళిక స్వరూపములు మరియు గుర్తుంచుకోవలసిన అంశములు:

1.హిమాలయములు : హిమాద్రి,హిమాచల్,శివాలిక్ అనే మూడు శ్రేణులతో హిమాలయాలు వేసవివిడుదులకు, సతత హరిత అరణ్యాలకు ప్రసిద్ధి.

2.గంగా సింధు మైదానము : చక్కటి సారవంతమైన భూములతో,అధిక జన సాంద్రత,వ్యవసాయ వాణిజ్యాలకు అనుకూలమైన నేలలతో ఈ మైదాన ప్రాంతం దేశానికే స్వర్ణసీమ.

3. ద్వీపకల్ప పీఠభూమి : మూడువైపులా సముద్రాలూ,పశ్చిమ,తూర్పు  కనుమలు, విశాలమైన తీరమైదానాలుసరిహద్దులు గా కల ఈ పీఠభూమి లో అనేక ఖనిజ వనరులకు నెలవైన చోటానాగపూర్, మాల్వా, బుందేల్ఖండ్, బాగేల్ఖండ్ పీఠభూములు కూడా ఒక  భాగము.

4. థార్ ఎడారి: ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతం లో కల థార్ ఎడారి కి లూని నది, ఇందిరాగాంధీ కాలువ ముఖ్యమైన నీటి వనరులు.

5. తీరమైదానములు : కొంకణ్,కెనరా,మలబార్ తీరాలు పశ్చిమం వైపున,ఉత్కల్,సర్కార్,కోరమాండల్ తీరాలు తూర్పు వైపున సారవంతమైన ఒండ్రు నేలలతో ఏర్పడిన డెల్టా భూములు ఈ తీర మైదానాలు.-జనావాసాలు.

6. దీవులు: బంగాళా ఖాతం లోని అండమాన్ నికోబార్ దీవులు,అరేబియా సముద్రం లోని లక్షదీవులు భారతదేశం లోని ద్వీపసమూహాలు.ఇవి వృక్ష,జీవ జాతుల వైవిధ్యతకి పేరుపొందినవి.

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO**

https://krbestsocialteache.wixsite.com/bestsocialteacher

ఈ పటాన్ని తయారుచేయడానికి ముందు భారతదేశ భౌతిక పటాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేయాలి.

**STEP 1:** నేలని శుభ్రం చేసి ముందుగా ముగ్గుతో ఇండియా అవుట్ లైన్ map గీసుకున్నాము.మెత్తటి బంకమన్నుని తడి చేసి పల్చగా outline లోపల అంతా ఒకే ఎత్తులో ఉండేలా పరుచుకోవాలి. మొదటగా ఉత్తరదిక్కులో మెత్తగా ఉండే సుద్దరాయి ని తడిపి హిమాలయాలను గుర్తించుట కు చిన్నచిన్న కొండలు,శ్రేణులు అమర్చాలి..వింధ్య,సాత్పూరా,ఆరావళి పర్వతాలని కూడా గుర్తించాలి. తడి ఆరి గట్టిబడేవరకూ వేచి ఉండాలి.తడి ఆరిన తర్వాత చిన్న చిన్న పగుళ్ళు కన్పిస్తాయి వీటిని తిరిగి పల్చటి మట్టి తో సరిచేసుకోవాలి.

**STEP 2:** ఇప్పుడు పసుపురంగు కలిపిన ముగ్గుతో గంగా-సింధూ మైదానాన్ని  చిత్రించి దాని పైన నీలి రంగుతో గంగా సింధు నదులను చక్కగా గీసుకోవాలి.

**STEP 3:** ఇక దక్షిణ భాగం లో లేత పసుపురంగు ముగ్గుతో త్రిభుజాకారపు ద్వీపకల్ప పీఠభూమిని,దానికిరువైపులా సుద్దరాయిని తడిపి తూర్పు,పశ్చిమకనుమలని అమర్చుకోవాలి.

**STEP 4:** రాజస్థాన్,ఆరావళి పర్వతాలకి ప్రక్కగా మెత్తటి ఇసుకతో థార్ ఎడారిని ఏర్పాటుచేసుకోవాలి.

**STEP 5:** ద్వీపకల్ప పీఠభూమి కి రెండువైపులా తూర్పు,పశ్చిమ కనుమలకి సముద్రానికీ మధ్య ఆకుపచ్చ రంగు ముగ్గుతో తీరమైదానాలని గీసుకోవాలి. ఇప్పుడు తెలుపురంగు ముగ్గుతో ఖనిజవనరులు సమృద్ధిగా కల చోటానాగపూర్,మాల్వా పీఠభూమిని కూడా గుర్తించాలి.

**STEP 6:** చివరగా మరొకసారి భౌతికపటాన్ని పరిశీలించి దూదిని తడి చేసి అండమాన్ నికోబార్,లక్షదీవుల స్థానంలో అమర్చాలి. ఆయా భూస్వరూపాల పేర్లు చిన్న చిన్న ప్లకార్డ్స్ గా తయారుచేసి వాటిపై ఉంచాలి.

outline ని మరొకసారి ముగ్గుతో స్పష్టంగా గీసి కొన్నిరోజుల పాటు చెదిరిపోయి,గాలికి ఎగిరిపోకుండా ఉండేందుకు పైన పెద్ద ట్రాన్స్పరెంట్ ప్లాస్టిక్ షీట్ తో కవర్ చేసి నాలుగువైపులా పిన్స్ గుచ్చండి.
ఇదే ప్రయోగాన్ని కొన్ని సంవత్సరాలపాటు ఉండేందుకు వీలుగా థర్మాకోల్ షీట్ పైన చేసి సోషల్ క్లబ్ లో ఉంచుకోవచ్చు కానీ అది పర్యావరణ హితం కాదు పైగా ఖర్చుతో కూడిన పని కాబట్టి మట్టితో చేయడమే ఉత్తమం.

ముగింపు.:

ఇలా తయారుచేయడం వలన నాకు భారతదేశ భౌగోళిక స్వరూపం పట్ల పూర్తి అవగాహన కలిగినది.వాటి విశిష్టతని తెలుసుకున్నాను. ఈ నమూనాని తయారుచేయడానికి సలహాలిచ్చి,సహకరించిన మా సోషల్ టీచర్  శ్రీమతి వాణీ ప్రభ గారికి మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కెయస్.వి కృష్ణారెడ్డి గారికి కృతజ్ఞతలు..








**PROJECT PREPARED BY D.VANIPRABHA, SUBJECT EXPERT, DCEB, EAST GODAVARI**





**FOR SOCIAL STUDIES UPDATES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAAP GROUP.**

SEND YOUR DETAILS AS BELOW TO JOIN IN THIS GROUP :

NAME, DESIGNATION,

SCHOOL ADDRESS,

MANDAL, DISTRICT.

(IT IS ONLY FOR SOCIAL STUDIES TEACHERS)

**ADMIN NO. 9492146689.**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**



THE BEST SOCIAL TEACHER WHATSAPP GROUP IS RESTRICTED ONLY FOR SOCIAL STUDIES TEACHERS. IF YOU WANT TO JOIN SEND YOUR DETAILS NAME, SCHOOL ADDRESS, DISTRICT TO 9492146689

BEST SOCIAL TEACHER

For Copies Contact:

9492146689, 9704334519

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES LOG ON TO

https://krbestsocialteache.wixsite.com/bestsocialteacher

BEST SOCIAL TEACHER WHATSAPP GROUP ADMIN KSV KRISHNA REDDY 9492146689

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల మధ్య విషయ సంబంధ చర్చ, పరస్పర సందేహ నివృత్తి, పాఠ్యబోధన, మూల్యాంకనం నందు తోడ్పాటు కోసం మన "బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్" ఏర్పరచబడింది. ఇందు సాంఘిక శాస్త్ర బోధకులందరూ {మీరు ప్రభుత్వ, ప్రైవేటు} ఏ పాఠశాలలో పనిచేస్తున్నా సభ్యులుగా చేరుటకు అర్హులే. సభ్యులందరూ విషయ సంబంధ చర్చను మాత్రమే గ్రూపులలో చేయవలసినదిగా మనవి. మీ మిత్రులు ఎవరైనా గ్రూపునందు చేరదలచుకుంటే వారి వివరాలు, పూర్తి పేరు, హోదా, పనిచేస్తున్న పాఠశాల, మండలం, జిల్లా వివరాలను అడ్మిన్ వాట్సాప్ నెంబరు 9492146689 కు వాట్సాప్ ద్వారా పంపండి. అడ్మిన్ ఫోన్ నెంబరును మీ ఫోన్ కాంటాక్టులలో సేవ్ చేసుకోండి.

సదా సాంఘిక శాస్త్ర సేవలో
కె.యస్.వి. కృష్ణారెడ్డి. జి.హెచ్.ఎం.,
జెడ్.పి.హెచ్.ఎస్., గంటి,
కొత్తపేట మండలం,
తూర్పుగోదావరి
9492146689



**ఈ గ్రూపు కేవలం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మాత్రమే.**

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- ✓ పాఠశాల సమయంలో పోస్టులు చేయరాదు. విరామ సమయంలో చేయవచ్చు.
- ✓ గుడ్మార్నింగ్, పండుగ విషెష్ పంపరాదు.( అందరి ఫోన్లు హ్యాంగ్ అవుతాయి కనుక)
- ✓ వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు. వ్యక్తిగత అంశాలు, ఫోటోలు గ్రూపులో పంపరాదు.
- ✓ మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు. (తక్కువ ఫోటోలతో, వివరణతో)
- ✓ సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- ✓ యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, అపోహలు, అభ్యంతరకర ఫార్వార్డింగ్ మెసేజ్లు పంపరాదు.
- ✓ సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను.
- ✓ మూఢనమ్మకాలను ప్రచారం చేసే పోస్టింగులు చేయరాదు.(దేవుడి బొమ్మలు, వాక్యములు)
- ✓ గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు, వాదులాడరాదు.
- ✓ మనది సెక్యులర్ వాట్సాప్ గ్రూపు. ఏ మతాన్ని, దేవుడిని, వర్గాన్ని, కులాన్ని కించపరిచే వ్యాక్యలు చేయరాదు.
- ✓ వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలు చేయరాదు.
- ✓ సబ్జెక్టుకు సంబందించి పంచే ప్రతీ ఫోటో, వీడియోకూ వివరణ క్రింద వ్రాయవలెను.
- ✓ గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును.
- ✓ గ్రూపులో చేరాలనుకునేవారు వారి వివరములను కేవలం అడ్మిన్ వాట్సాప్ నెంబరుకే ADDING REQUST వాట్సాప్ ద్వారా పంపాలి. అడ్మిన్ నెంబరును ప్రతీ సభ్యుడూ తమ ఫోన్ కాంటాక్ట్స్ లలో సేవ్ చేసుకోవాలి. మీకు వ్యక్తిగత సందేశాలు పంపే నిమిత్తం.
- ✓ సభ్యులు అడిగే ప్రశ్నలకు ఎవరైనా సమాధానం చెప్పవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే ప్రతిస్పందించనవసరం లేదు.
- ✓ గ్రూపులోనుంది వైదొలిగే సభ్యులు ముందుగా తెలియజేయాలి. లేనట్లయితే తిరిగి మళ్ళీ గ్రూపులో చేర్చుట జరుగదు.

\- అడ్మిన్ KSV KRISHNA REDDY, GHM, ZPHS, GANTI 9492146689.

https://krbestsocialteache.wixsite.com/bestsocialteacher